www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 18 సెప్టెంబర్ 2024
5
అన్నమయ్య



వరద బాధితులకు రూ.2 లక్షలు వితరణ



ఎమ్మెల్యేకు చెక్కును అందజేస్తున్న దాతలు

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్ : విజయవాడ వరద బాధితుల సహాయార్థం మదనపల్లి బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ సభ్యులు మదనపల్లి ఎమ్మెల్యే షాజ హాన్ బాషాకు రూ.2 లక్షలు వరద బాధితులను ఆదు కోవడానికి పలు అసోసియేషన్లు, యూనియన్లు ముం దుకు రావడం శు భపరిణామమన్నారు. భారీ వరదల కారణంగా విజయవాడ నగరంతో పాటు వేలాది గ్రామాలు జలమయం కావడం బాధాకరమన్నారు. యూనియన్ అధ్యక్షులు జంగాల శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి బి.వెంకట్రమణ, కార్యదర్శి ఎస్.రెడ్డి శేఖర్ మాట్లాడుతూ వరదల కారణంగా వేలాది కుటుంబాలు సర్వం కోల్పోవడం తమను కలిచివేసిందన్నారు. వరద బాధితులకు యూనియన్ ద్వారా రూ.2,00,116 ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశామన్నారు. కార్యక్రమంలో సభ్యులు బైల్ నారాయణ, పి.వెంకట్రమణ,కొత్తిండ్ల రమణ, మల్లికార్జున, పెయింటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పతి పాల్గొన్నారు.

'తల్లికి వందన'మేది!

- డేటా పేరుతో దోబూచులాటలు
- నాలుగు నెలలుగా సుదీర్ఘ నిరీక్షణ
- 3,26,752 మంది విద్యార్థుల తల్లుల ఎదురుచూపులు



ప్రజాశక్తి - కడప ప్రతినిధి

ఉమ్మడి కడప జిల్లాలో 2,823 పాఠశాలలు ఉన్నాయి. 3,26,752 మంది విద్యాభ్యాసం సాగిస్తున్నారు. స్క్రూటినీ చేస్తే సుమారు 1.80 లక్షల మంది విద్యార్థులు అర్హులుగా తేలా అవకాశం కనిపిస్తోంది. 2022-23 సంవత్సరంలో అప్పటి వైసిపి సర్కారు అమ్మఒడి పథకం కింద 1.80 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాలో రూ.270.30 కోట్లు జమ చేసింది. 2021-22 సంవత్సరంలో 1.79 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాలో రూ.244.06 కోట్లు జమ చేసింది. వైసిపి సర్కారు జమ చేసిన అమ్మఒడి నిధులను ప్రయివేటు, కార్పొరేట్ అధిక ఫీజుల చెల్లింపుల సమయంలో తల్లిదండ్రులకు పెద్దఎత్తున ఉపశమనం లభించేది. రాష్ట్రంలోని ఎన్‌డిఎ సర్కారు సామాన్యుల ఆశలతో ఆడుకోవడం విడ్డూరంగా ఉందనే వాదన వినిపిస్తోంది. కూటమి అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్నప్పటికీ తల్లికి వందనం పథకం అమలు ప్రసక్తినే విస్మరించింది. రాష్ట్రంలోని 26 జిల్లాలకు చెందిన డిఇఒలు, ఎస్‌ఎస్‌ఎ పిఒలు, సచివాలయాల దగ్గర పూర్తి స్థాయిలో డేటా అందుబాటులో ఉన్నప్పటికీ డేటా ఎందుకు అందుబాటులో లేదని ప్రతిపక్షాలు, తల్లిదండ్రుల నుంచి విమర్శల వర్షం కురుస్తోంది. రాష్ట్రంలో ఎన్‌డిఎ సర్కారు అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల వ్యవధిలో సుమారు రూ.19 వేల కోట్లు అప్పు చేసి ఎవరికి ఏమీ ఒరగబెడుతున్నారనే విమర్శలు వెల్లువ కొనసాగుతోంది. తల్లికి వందనం పథకం అమలుపై డిఇఒ దగ్గర ప్రస్తా వించగా గైడ్‌లెన్స్ రాలేదని పేర్కొనడం గమనార్హం.

తల్లికి వందనం పథకం అమలు ప్రశ్నార్థకంగా మారింది. శాసన మండలిలో విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ డేటా లేదనే పేరుతో దోబూచులాట ఆడడం ఇందుకు నిదర్శనమని చెప్పవచ్చు. 2024 సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి అధికారంలోకి వస్తే ప్రతి విద్యార్థికి రూ.15 వేల చొప్పున తల్లుల ఖాతాలో జమ చేస్తామని హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే. సార్వత్రిక ఎన్నికల అనంతరం రాష్ట్రంలో ఎన్‌డిఎ సర్కారు అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతోంది. వైసిపి హయాంలోని అమ్మఒడి పథకం పేరు మార్పు మినహా ఎటు వంటి పురోగతి సాధించలేదు. హామీలతో అధికారంలోకి వచ్చి విద్యార్థుల తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేయడం దారుణమనే విమ ర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వం విద్యార్థి లోకానికి ఇచ్చిన హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని చెప్పవచ్చు.

సత్వరమే అమలు చేయాలి



తక్షణమే తల్లికి వందనం పథకాన్ని అమ లు చేయాలి. జిల్లాలోని ప్రయివేటు, కార్పొరేట్ అధిక ఫీజుల దాహనికి తల్లికి వందనం పథకం ఉపశమ నం కలిగిస్తుంది. పాఠశాలలు తెరిచి నాలుగు నెల వుతోందని, ప్రయివేటు పాఠశాలల యాజమాన్యాల బాదుడు మొదలు కావడం ఆందోళన కలిగిస్తోంది.

- ఐశ్వర్య, విద్యార్థి తల్లి, చాపాడు, కడప జిల్లా.

తల్లికి వందనంపై ఆశలు



రాష్ట్రంలో ఎన్‌డిఎ సర్కారు అధికారంలోకి వస్తే ఇంట్లో ఎందరు పిల్లలు చదువుతుంటే అందరికీ తల్లికి వందనం అమలు చేస్తామని ప్రకటించారు. ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు అవుతోంది. ప్రయివేటు పాఠశాలల అధిక ఫీజుల దోపిడీతో భారంగా మారింది. ప్రభుత్వం సత్వరమే తల్లికి వందనం అమలు చేసి ఆదుకోవాలి.

- బి.రెడ్డమ్మ, విద్యార్థి తల్లి, రాజంపేట. అన్నమయ్య జిల్లా.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

- రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి



విద్యార్థికి బ్యాగ్ అందజేస్తున్న మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

ప్రజాశక్తి - రాయచోటి

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని అలీమా బాద్ ఉర్దూ పాఠశాలలో విద్యార్థులకు యూనిఫామ్, బ్యాగులు విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలన్నారు. ప్రతి విద్యార్థీ ఉన్నత చదువులు చదివేందుకు ఇప్పటి నుంచే వారికి మంచి విద్యాబుద్ధులు నేర్పాలన్నారు. ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ప్రభుత్వం విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అధిక నిధులు ఖర్చు చేస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు నాణ్యమైన యూనిఫామ్, బుక్స్ వంటి విద్యా సామగ్రి ఇదిస్తోందన్నారు. విద్యార్థులు బూట్లు, యూనిఫామ్ వేసుకొని పాఠశాలకు రావాలన్నారు. ప్రతి విద్యార్థి పరిశుభ్రతను పాటిస్తూ నీట్‌గా డ్రెస్ కోడ్ పాటించాలని సూచించారు. సమాజ భవిష్యత్తు అంతా విద్యార్థుల చేతుల్లోనే ఉందని ఉపాధ్యాయులు చదువుతోపాటు వినయం, విధేయత, సంస్కారం తదితర సుగుణాల మానవతా విలువలు కూడా విద్యార్థులకు నేర్పించాలన్నారు. విద్యార్థులు అంకితభావంతో విద్యనభ్యసించి తమ తల్లిదండ్రులకు తమ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని చెప్పారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. అప్పుడే విద్య ఉద్యోగాలలో వారికి మొదటి ప్రాధాన్య ఇస్తారని పేర్కొన్నారు. విద్యార్థులకు స్పోర్ట్స్ కిట్లు కొనుగోలు చేసేందుకు తమ సొంత నిధుల నుంచి రూ. 50 వేలు ఇస్తానన్నారు. ఉర్దూ పాఠశాలకు రోడ్డు సౌకర్యం కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలకు మెరుగైన సేవలందించాలి

సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం రాయచోటి మండల పరిధిలోని ఎగువ అబ్బవరంలో నూతనంగా నిర్మించిన రామ సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలు వివిధ సమస్యలపై సచివాలయానికి వస్తుంటారని, వారి సేవలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు.ప్రజలకు జాప్యం లేకుండా సేవలను పారదర్శకంగా అందించాలని అప్పుడే వారికి ప్రభుత్వంపై నమ్మకం కలుగుతుందన్నారు. సిబ్బంది విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, ప్రజల నుంచి అందిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని పేర్కొన్నారు. అనంతరం గ్రామస్తులు మంత్రిని గజమాలతో ఘనంగా సన్మానించారు.

శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు

చిన్నమండెం: నియోజకవర్గంలో శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని రవాణా, యువజన, క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని కలిబండలో వివిధ సమస్యలపై విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కలిబండలో తాగునీటి సమస్య ఉందని ప్రజలు తమకు తెలుపుగా నూతన బోరు వేశామన్నారు. ప్రజల కోరిక మేరకు కలిబండలో రోడ్లు, డ్రెయినేజీ, కరెంటు సమస్యలు లేకుండా చర్యలు చేపడతామని తెలిపారు. నియోజకవర్గంలో శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారమే లక్ష్యంగా అవసరమైన గ్రామాలలో బోర్లు వేసి నీటి సమస్య పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 90 రోజులకే రాయచోటి నియోజకవర్గంలో దాదాపు 56 బోర్లు వేసి నీటి సమస్య పరిష్కరించామని చెప్పారు. రాబోయే రోజులలో నియోజకవర్గంలో ఎక్కడ కూడా తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందని మంత్రివర్యులు తెలిపారు. కలిబండ గ్రామంలోని వీధివీధి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. మంత్రి మండపల్లి కలిబండ గ్రామానికి చేరుకోగానే టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై ఘనంగా సన్మానించారు. అనంతరం గ్రామంలోని సమస్యలన్నీ మంత్రి దృష్టికి తీసుకురాగా వాటన్నింటిని పరిష్కరిస్తారని మంత్రి హామీ ఇచ్చారు.

'ముదివేడు' నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించాలి

- సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ముదివేడు బాధితులు, నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి రూరల్

ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టప్రకారం నష్ట పరిహారం ఇవ్వాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి. శ్రీనివాసులు డిమాండ్ చేశారు. మంగళవారం ముదివేడు నిర్వాసితుల సమస్యలు పరిష్కరించాలని ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ అమలు చేయాలని కోరుతూ కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ గత ప్రభుత్వం ముదివేడు రిజర్వాయర్ నిర్మించాలని తలపెట్టి అనేక అవకతవకలకు పాల్పడి రైతులను ముంచేసిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఎం పోరాటం ఫలితంగా ముంపునకు గురయ్యే భూములను, ఇళ్ల గుర్తించడం కోసం ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి, అవార్డు కూడా ప్రకటించిందని గుర్తుచేశారు. దాదాపు 700 మంది రైతుల భూములు, కూరబలకోట, బి.కొత్తకోట మండలాల పరిధిలోని ఐదు గ్రామాలు పూర్తిగా మునిగిపోతున్నాయని పేర్కొన్నారు. ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదని, భూముల్లో మట్టిని తవ్వేసిన కారణంగా వ్యవసాయానికి పనికిరాకుండా పోయాయాని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలని, భూములు, ఇళ్లు కోల్పోయిన ప్రతి కుటుంబానికీ ఐదు సెంట్ల ఇంటి స్థలం ఇవ్వాలని ఇంటి నిర్మాణం కోసం రూ. 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. డీకేటి భూములకు పరిహారం ఇవ్వాలని, భూమిలేని వ్యవసాయ కూలీలకు రూ. 5 లక్షల నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులకు అన్యాయం జరిగితే సహించేది లేదని, ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితులకు న్యాయం చేయని పక్షంలో ఉద్యమం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్‌కు వినతిపత్రం అందచేశారు. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌తో మాట్లాడి సమస్య పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు, ముదివేడు రిజర్వాయర్ నిర్వాసితుల సంఘం నాయకులు శ్రీనివాసులు, కిరణ్, సురేంద్రరెడ్డి, రమణ, ఆంజనేయులు, మారపరెడ్డి పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెసి ఆదర్శ రాజేంద్రన్

ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ పరిశీలన పూర్తి చేయాలి

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో జరుగుతున్న ఫ్రీ హోల్డ్ భూముల రిజిస్ట్రేషన్ పరిశీలనను వారంలోగా పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తహశీల్దార్లను ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్‌లో మినీ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఫ్రీ హోల్డ్ భూముల రీవెరిఫికేషన్ అంశాలకు సంబంధించి తహశీల్దార్లతో జాయింట్ కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఫ్రీ హోల్డ్ భూముల రీ వెరిఫికేషన్‌కు సంబంధించి ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను దృష్టిలో ఉంచుకొని క్షేత్రస్థాయిలో వాటిని పటిష్టంగా అమలు పరచాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మా -2 ప్రకారం డేటాను రూపొందించాలని పేర్కొనాన్రవు. గ్రామం వారీగా రిజిస్ట్రేషన్ అయిన వాటిని పరిశీలించాలన్నారు. భూముల కేటగిరిలో అవి చుక్కల భూములా, ఇనాం భూములా, ఫ్రీ హోల్డ్ అయిన భూముల విస్తీర్ణం ఎంత, ఫ్రీ హోల్డ్ తర్వాత అమ్మారా, గిఫ్ట్ కింద ఇచ్చారా, థర్డ్ పార్టీ తీసుకున్నారా, సదరు భూమి సాగులో ఉందా, అనుభవంలో ఎవరున్నారు తదితరాలలో ప్రభుత్వం నిర్దేశించిన ప్రొఫార్మా ప్రకారం నివేదికను పక్కాగా రూపొందించాలన్నారు. ఇందులో ఎలాంటి పొర పాట్లకు తావు ఇవ్వరాదని సూచించారు. పెండింగ్ అసైన్మెంట్ భూముల పరిశీలన కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఫ్రీ హోల్డ్ భూముల పరిశీలనకు వివిధ అంశాలలో తీసుకోవాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశారు. అనంతరం పలు సూచనలు జారీ చేశారు. సమావేశంలో సబ్ కలెక్టర్ నైదియాదేవి, ఆర్‌డిఒ రంగస్వామి, తహశీల్దార్లు, డిటిలు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణకు చర్యలు

ప్రజాశక్తి-వాల్మీకిపురం : నులిపురుగు నివారణకు అల్బెండజోల్ మాత్రలు మింగాలని ఎన్‌టిఆర్ వైద్య సేవ ట్రస్ట్ జిల్లా కో-ఆర్డినేటర్ డాక్టర్ లోకవర్ధన్ అన్నారు. మంగ ళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా స్థానిక పివిసి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు ఆల్బండజొల్ మాత్రలను మింగిం చారు. మండలంలోని చింతపర్తి, శాకంవారిపల్లి, మంచూరు గ్రామాల్లోని పాఠశా లల్లో విద్యార్థులకు ఆల్బండజొల్ మాత్రలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, సిహెచ్ఒ ఇంద్రాణి, ప్రిన్సిపల్ ఉమా అమరే శ్వరి, సూపర్‌వైజర్ భానుబి, వైద్య సిబ్బంది హృదఈశ్వరి, సరోజిని, అమృత పాల్గొన్నారు.

చెకుముకి పోస్టర్లు ఆవిష్కరణ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో చెకుముకి గోడపత్రికలను మంగళవారం స్థానిక తరిగొండ రోడ్డులోని ఉర్దూ మైనార్టీ గురుకుల పాఠశాలలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెవివి జిల్లా అధ్యక్షులు ప్రభుచరణ్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసేందుకు, భావితరాల శాస్త్రవేత్తలను తయారు చేసేందుకు చెకుముకి సైన్స్ సంబరాలను జనవిజ్ఞాన వేదిక నిర్వహిస్తోందన్నారు. సెప్టెంబర్ 25న పాఠశాల స్థాయి, అక్టోబర్ 1న మండల స్థాయి, అక్టోబర్ 27న జిల్లా స్థాయి, నవంబర్ 9, 10వ తేదీల్లో రాష్ట్ర స్థాయిలో నిర్వహిస్తారని తెలిపారు. 8, 9, 10వ తరగతులు చదువుతున్న విద్యార్థులు ఈ పరీక్షలకు అర్హులని, ఆశక్తి గల విద్యార్థులు రూ.10లు రుసుము చెల్లించి, పరీక్షలో పాల్గొనవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ నవమల్లిక, ఉపాధ్యాయులు జిలాని బాషా, గీతాంజలి, వెంకటమ్మ, సురేఖ, రమీజ, శశికల పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జెవివి నాయకులు, ఉపాధ్యాయులు

తహశీల్దార్ల పర్యవేక్షణ తప్పనిసరి : జెసి

ప్రజాశక్తి - రాయచోటి

జిల్లాలో ఉచిత ఇసుక బల్క్ ఆర్డర్లను తహశీల్దార్లు స్వయంగా పర్యవేక్షణ చేయడంతో పాటు వాటిని ఆడిట్ కూడా చేయా లని జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ ఆదేశించారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్‌లో ఉచిత ఇసుక సరఫరాలో తీసుకోవాల్సిన చర్యలపై తహశీల్దార్లు, మున్సిపల్ కమిషనర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ ఇసుకపై ఒక్క రూపాయి కూడా ప్రజలపై భారం లేకుండా ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తుందన్నారు. కేవలం నిర్వహణ, రవాణా చార్జీలను మాత్రమే వినియోగదారులు చెల్లించాలన్నారు. ఈ విషయాలపై ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడా ఇసుక అక్రమ రవాణా జరగకుండా పటిష్టమైన పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఉచిత ఇసుక బల్క్ ఆర్డర్లను తహశీల్దార్లు క్షేత్రస్థాయిలో స్వయంగా ఆడిట్ చేయాలన్నారు. ప్రజలకు అందించే ఉచిత ఇసుక పారదర్శకంగా సరఫరా చేయాలని, ఉచిత ఇసుక విధానంపై ప్రభుత్వ నిబంధనలను అవగాహన కలిగించుకోవాలని, అని పటిష్టమైన నిఘాతో అక్రమ సరఫరాను అరికట్టాలని తెలిపారు. సచివాలయంలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఇసుక బుకింగ్ చేసుకోవచ్చన్నారు 'పబ్లిక్ డొమైన్స్' యాప్ ద్వారా మొబైల్‌లో ఉదయం 12 గంటల నుంచి సాయంత్రం ఆరు వరకు రిజిస్టర్ చేసుకోవచ్చునని చెప్పారు. బల్క్‌గా వినియోగదారుడు దరఖాస్తు చేసుకున్న ఇసుకను తహశీల్దార్ తప్పనిసరిగా ఆడిట్ చేయాలని సూచించారు. అవసరమైన ప్రతి వినియోగదారుడికి ఇసుక అందేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఇసుకను ఎలా రిజిస్టర్ చేసుకోవాలి, రవాణా, నిర్వహణ ఛార్జీలు, అక్రమ ఇసుక తవ్వకాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, జనరల్ కన్స్యూమర్ బుకింగ్, బల్క్ కన్స్యూమర్ బుకింగ్ విధానం, ఆన్‌లైన్‌లో వాహనాల ఎంపానల్మెంట్ అంశం, కేటగిరి, దూరాన్ని బట్టి వాహనాల రవాణాఛార్జీల చెల్లింపు తదితర వివిధ అంశాలలో జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి హరికృష్ణ, ఇడిఎం నరేంద్ర ఉచిత ఇసుక బుకింగ్ విధానంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. సమావేశంలో సబ్ కలెక్టర్ నైదియాదేవి, ఆర్‌డిఒ రంగస్వామి పాల్గొన్నారు.

చేతి, కుల వృత్తుల నాణ్యతను పెంచుకోవాలి : జెసి

ప్రజాశక్తి - రాయచోటి

రకరకాల వృత్తులకు ఆద్యుడైన దైవిక వాస్తుశిల్పి విశ్వ కర్మను ఆదర్శంగా తీసుకుని చేతి, కుల వృత్తుల వారు తమలో నైపు ణ్యాన్ని పెంపొందించుకోవాలని జెసి ఆదర్శ్ రాజేంద్రన్ తెలిపారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దైవిక వాస్తుశిల్పి విశ్వకర్మ జయంతిని ఘనంగా నిర్వహించారు. జెసి ముఖ్యఅతిథిగా పాల్గొని విశ్వకర్మ చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ కర్మాగారాలు, పారిశ్రామిక ప్రాంతాలలో ఇంజినీరింగ్, ఆర్కిటెక్చరల్ వారు మాత్రమే కాకుండా వడ్రంగులు, చేతివృత్తులవారు, హస్తకళాకారులు, మెకానిక్స్, స్మిత్‌లు, వెల్డర్లు, పారిశ్రామిక కార్మికులు, ఫ్యాక్టరీ కార్మికులు మొదలైన వారు ఆయన్ను గురువుగా భావిస్తుంటారని, కార్మికులు విశ్వకర్మను కొలిచి తమ పరికరాలను, పనిముట్లను పూజిస్తారని, రైతులు తమ నాగళ్ళ, ఇతర వ్యవసాయ పనిముట్లను పూజిస్తారని పేర్కొ న్నారు. అనంతరం వివిధ వృత్తుల వారు జెసికి విశ్వకర్మ చిత్రపటాన్ని బహుకరించి, ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారి సందప్ప, డిపిఆర్‌ఒ పురుషోత్తం, హౌసింగ్ పీడీ శివయ్య, వడ్రంగి వృత్తుల నరసింహ ఆచారి, నాగార్జున ఆచారి, వివిధ చేతి కుల వృత్తుల సభ్యులు పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** వేయికళలకు అధిపతి శ్రీవిరాట్ విశ్వకర్మ అని ఎమ్మెల్యే షాజహాన్ బాషా అన్నారు. విశ్వకర్మ జయంతి వేడుకలను పట్టణంలోని స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో విశ్వబ్రాహ్మణుల ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారతీయ పురాణాలు దేవతలకు విశ్వకర్మ స్వర్గలోకం నిర్మించినట్లు చెబుతాయన్నారు. సమాజంలో విశ్వబ్రాహ్మణులది సముచిత స్థానమని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రధాని నరేంద్ర మోడీ, సిఎం చంద్రబాబు నాయుడులు విశ్వబ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని, వారి వృత్తిని ప్రోత్సహించేందుకు విశ్వకర్మ యోజన పథకం ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ ప్రతినిధులు నారాయణ ఆచారి, పచ్చిపాల రామకృష్ణ ఆచారి, డాక్టర్ అప్పినపల్లి భాస్కరాచారి, సుమంత్ కళ్యాణ్, యుగంధర్ ఆచారి, చిన్న పాల్గొన్నారు.

స్వచ్ఛ రాయచోటి సాధనకు కృషి : డిపిఒ

ప్రజాశక్తి - రాయచోటి

స్వచ్ఛ రాయచోటి సాధించి తద్వారా స్వచ్ఛభారత్ సాధించే లక్ష్యంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డిపిఒ ధనలక్ష్మి, మున్సిపల్ కమిషనర్ వాసుబాబు పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయ గేటు నుంచి ప్రజా ప్రతిని ధులు, జిల్లా అధికారులు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మున్సిపాలిటీ ఆధ్వర్యంలో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుంచి బస్టాండ్ మీదుగా నేతాజీ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించి విద్యార్థులతో మాన వహారం చేశారు. బంగ్లా సర్కిల్‌లో జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు రోడ్లను శుభ్రపరిచి స్వచ్ఛ సంకల్పం తీసు కున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా గాంధీ కలలు కన్న భారతదేశం కోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛత కోసం కృషి చేయాలని అన్నారు. మన నగరాన్ని, జిల్లాను, రాష్ట్రాన్ని, దేశాన్ని పరిశుభ్రంగా ఉంచడం ద్వారా భరతమాతకు సేవ చేసినట్లేనన్నారు. ప్రతి ఒక్కరూ సంవత్స రంలో100 గంటలు, వారానికి రెండు గంటలు స్వచ్ఛం దంగా పరిశుభ్రత కోసం పనిచేసి స్వచ్ఛ ఆంధ్ర ప్రదేశ్ సాధించే సంకల్పానికి కృషి చేయాలన్నారు. అనంతరం స్వచ్ఛ ఆంధ్ర, స్వచ్ఛభారత్, స్వచ్ఛ రాయచోటి కోసం పాటు పడతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జిల్లా వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డిఎంహెచ్ఒ కొండయ్య, డాక్టర్ రియాజ్ భేగ్, కోటేశ్వరమ్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబి రంలో కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిం చారు. కార్యక్రమంలో గాజుల ఖాదర్ బాషా, మున్సిపల్ వైస్ చైర్మన్ ఫయాజుర్ రెహమాన్, కౌన్సిలర్ మదన్ మోహన్‌రెడ్డి, డిఇఒ శివప్రకాష్ రెడ్డి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్ పిళ్లై, డిడి మాలకొండయ్య, డిఅర్‌డిఎ పీడీ సత్యనారాయణ, విద్యార్థులు పాల్గొన్నారు.


ముళ్ల పొదలను తొలగిస్తున్న జెసిబి

ముళ్ల పొదలు తొలగింపు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

వెంగంవారిపల్లె పంచాయతీ పరిధిలో ఉన్న రాగిమాకుల చెరువు కట్టకు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలను సర్పంచ్ జి.శ్రీవాణి, నవీన్ జెసిబితో తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాగిమాకుల చెరువు కట్టపై ఇరువైపులా ముళ్ళ చెట్లు పెరిగి పోవడంతో మండ్యంవారిపల్లె, సింగంవారిపల్లె, పత్తిరిగుట్ట, వెంగంవారి పల్లెకు ప్రయాణించడానికి ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. రాత్రి వేళల్లో మరింత ఇబ్బందిగా మారి రోడ్డు ప్రమాదాలు సంభవించడానికి అవకాశం ఏర్పడిందని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా మంగళవారం సర్పంచ్ జి.శ్రీవాణి నవీన్ రాగిమాకుల చెరువు కట్టకు ఇరువైపులా ఉన్న ముళ్ళ పొదలను జెసిబి సాయంతో తొలగించినట్లు తెలిపారు. వాహనదారులు రోడ్డు మలుపులలో అప్రమత్తంగా వాహనాలు నడిపి, సురక్షితంగా ఇంటికి చేరాలని పేర్కొన్నారు.

శివాలయంలో ఇఒ విచారణ

ప్రజాశక్తి-సుండుపల్లి

మండలంలోని పోలీసుస్టేషన్ సమీపంలో ఉన్న శివాలయంలో మంగళ వారం దేవాదాయశాఖ ఇఒ కొండారెడ్డి విచారణ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి దేవాలయంలో ఐదు లక్షల ఆదాయం ఉంటే అక్కడ కమిటీలు ఏర్పాటు చేసి కమిటీల ద్వారానే దేవాలయాలు అభివృద్ధి పనులు చూస్తారని తెలిపారు. తక్కువ ఆదాయం ఉంటే అక్కడ అర్చకులు, పూజారిని దేవాదాయశాఖ తరఫున అనుకుంటామని తెలిపారు. దేవాలయంలో అభివృద్ధి జరగలేదని కొంతమంది వద్దా వారు కొంతమంది వద్దా వారు అభివృద్ధి చేస్తున్నామని అన్నారు. దేవాలయ అభివృద్ధిలో గ్రూపు తగాదాలు లేకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు.

348 ఇళ్లకు సర్వే పనులు ప్రారంభం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలోని మంగంపేట నిర్వాసితులందరికీ న్యాయం చేసి భూములు ఇళ్లు కోల్పోయిన వారికి పరిహారం ఇప్పిస్తామని, వారికి ఆర్ఆర్2లో చేర్పిస్తామని ఎమ్మెల్యే అరవ శ్రీధర్, టిడిపి యువ నాయకుడు సాయివికాస్‌రెడ్డి బాధితులకు భరోసా కల్పించారు. మంగంపేట అగ్రహారంలో 348 ఇళ్లకు సర్వే పనులు యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం స్థానిక అధికారులు తమను పట్టించుకోలేదని ఎన్ని మార్లు తమ సమస్యలను తెలిపిన అర్జీలను ఇచ్చిన నిర్లక్ష్యం వ్యవహరించారని ప్రజలు కోరారు. వారు వెంటనే స్పందించి అధికారులకు ఆదేశించి సర్వే పనులను మొదలుపెట్టడం జరిగిందని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ పీర్ మున్నీ, ఆర్ఐ రామమోహన్, విఆర్ఒ భాస్కర్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత కంటి వైద్య శిబిరం

ప్రజాశక్తి-గుర్రంకొండ

ఉచిత కంటి ఆపరేషన్లకు 80 మంది ఎంపికైనట్లు రీడ్ సంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఈశ్వరయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ అగర్వాల్స్ దృష్టి ఆస్పత్రి ఇండియాచే కంటి వైద్య పరీక్షలు నిర్వహించామని అన్నారు. కంటి లో శుక్లాలు, కేటరాక్ట్ ఉన్నవారిని 80 మందిని ఎంపిక చేసి మదనపల్లెలో ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది, రీడ్ సంస్థ సిబ్బంది పాల్గొన్నారు. **మదనపల్లె అర్బన్ :** పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ గోవింద బాలకృష్ణమూర్తి ఆధ్వర్యంలో డాక్టర్ అగర్వాల్స్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి పరీక్షలు, అవగాహన సదస్సు నిర్వహించారు. విద్యార్థులు, సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు చేశారు. పలువురు విద్యార్థినులకు దృష్టిలోపాలను గుర్తించి, వారికి తెలియజేస్తూ రిపోర్టులు అందించారు. అంతేకాక డాక్టర్ అగర్వాల్ ఐ ఆసుపత్రిలో అవసరమైన వారికి తక్కువ ధరలకు, ఉచితంగాను కంటి అద్దాలు ఇవ్వడం జరుగుతుం దని ఇమానుయేల్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ అగర్వాల్ ఆసుపత్రి వారికి ధన్యవాదాలు తెలిపారు.

స్విట్జర్లాండ్ యూనివర్సిటీతో 'అన్నమాచార్య' ఎంఒయు

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమాచార్య విశ్వవిద్యాలయం స్విట్జర్లాండ్ యూనివర్సిటీతో ఎంఒయు కుదుర్చుకున్నట్లు అన్నమాచార్య యూనివర్సిటీ ఛాన్సలర్ చొప్పా గంగిరెడ్డి, వైస్ ఛైర్మన్ చొప్పా యల్లారెడ్డి, యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎస్.మల్లికార్జున రావు, ప్రిన్సిపల్ ఎస్ఎంవి నారాయణ పేర్కొన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ యూనివర్సిటీ ప్రో-చాన్సలర్ సి.అభిషేక్‌రెడ్డి ఇటీవల జ్యూరిచ్ విశ్వవిద్యాలయం, స్విట్జర్లాండ్‌ను సందర్శించారని, ఈ సందర్శనలో భాగంగా, రెండు సంస్థల మధ్య అవగాహన ఒప్పందం (ఎంఒయు) కుదుర్చుకోవడంపై చర్చలు జరిపారన్నారు. ప్రఖ్యాత జ్యూరిచ్ విశ్వవిద్యాలయం, దాని ప్రతిష్టాత్మక క్యాంపస్ వరల్డ్ ర్యాంకింగ్‌లో 90వ స్థానంలో ఉన్నదని, అన్నమాచార్య విశ్వవిద్యాలయం సాంకేతిక ప్రగతికి బలమైన భాగస్వామిగా నిలుస్తుందని తెలిపారు. ఈ అవగాహన ఒప్పందం కుదిరిన తర్వాత, ఇరు విశ్వవిద్యాలయాల మధ్య విద్యార్థుల మార్పిడి సదుపాయం కలుగుతుందన్నారు. ఇది విద్యార్థులకు వివిధ సాంస్కృతిక, విద్యా అనుభవాలను అందిస్తుందని, పరిశోధన మార్పిడి ద్వారా ఇరు విద్యా సంస్థల ప్రగతికి తోడ్పడుతుందని అంటూ చాలన్న ఉద్దేశంతో మౌలిక పరిశోధనలు జరుగుతున్నవని తెలిపారు. అధ్యాపకుల మార్పిడి కూడా ఈ ఒప్పందంలో ఒక ముఖ్యాంశమని, ఇది అధ్యాపకు లకు, పరిశోధకులకు, నూతన ప్రణాళికలపై కలిసి పనిచేసే అవకాశం కల్పిస్తుందని పేర్కొన్నారు. ఈ భాగస్వామ్యం ద్వారా అన్నమాచార్య విశ్వవిద్యాలయం అంతర్జాతీయంగా గుర్తింపు పొందే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులకు జ్యూరిచ్ విశ్వవిద్యాలయంతో సహకారంగా ప్రఖ్యాత విద్యా, పరిశోధనావకాశాలు లభిస్తాయన్నారు. అంతర్జాతీయ స్థాయిలో పరిశోధనా పద్ధతులు, విద్యా మార్గదర్శకాల మార్పిడి ద్వారా, అన్నమాచార్య విశ్వవిద్యాలయ ప్రోగ్రాములు మరింత బలపడతాయని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.

అజ్మీర్ యాత్ర ముస్లిములకు పవిత్రమైంది

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

అజ్మీర్ యాత్ర ముస్లింలకు పరమ పవిత్రమైందని మైనార్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ఎ.మస్తాన్ పేర్కొన్నారు. మంగళవారం తమ సొంత నిధులతో 13వ వార్డు నుంచి మస్తాన్, వార్డు ఇంఛార్జ్ నస్రీన్ తాజ్ మొత్తం 28 మందిని అజ్మీర్ యాత్రకు పంపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా సతీమణి గుల్నాజ్ బేగం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిడిపి మైనార్టీ నాయకుడు మస్తాన్, నస్రీన్ తాజ్ ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్యతనివ్వడం శుభ పరిణామమన్నారు. ప్రతి ఏడాది ఆయన అజ్మీర్, ఇటు షిరిడీలకు 100 మంది చొప్పున పంపడం జరుగుతుందని ఆయన స్పష్టం చేశారు.కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రాధమ్మ, పూలి మహాలక్ష్మి, దాదాపీర్, షౌకత్, మునీర్ ఖాన్, అక్రమ్, నిస్సార్ అహ్మద్, ఖాజా హుస్సేన్, బావాజాన్, ఇక్బాల్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తోటవీధి గణేశుడి నిమజ్జనం

ప్రజాశక్తి-వాల్మీకిపురం

పట్టణంలోని తోటవీధిలో ఏర్పాటు చేసిన గణేశుడిని మంగళవారం నిమజ్జన కార్యక్రమం కోలాహలంగా సాగింది. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం పట్టణ పుర వీధుల్లో గణేశుడిని ఊరేగించి, యువత కేరింతల మధ్య నిమజ్జన కార్యక్రమం జరిపింది.

విప్లవంగా స్వచ్ఛతా హీ సేవలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

విప్లవంగా స్వచ్ఛతా హీ సేవలు నిర్వహించాలని రైల్వేకోడూరు ఎమ్మెల్యే అవర శ్రీధర్ పేర్కొన్నార మండలం ఉర్లగట్టుపోడు పంచాయతీ పరిధి లోని వైఎస్ఆర్ కాలనీలో స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే అరవ శ్రీధర్,ముక్కా సాయివికాస్ రెడ్డి హాజరయ్యారు. గ్రామంలో పలు అభివృద్ధి పనులను గురించి, ప్రజలు సమస్యలు గురించి అడిగి తెలుసు కున్నారు. అనంతరం మొక్కలు నాటి, గ్రామ సమస్యలు గురించి సంబంధిత అధికారులతో చర్చించి త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్ర మంలో ఎంపిడిఒ జాషువా,సర్పంచ్ గోపీనాథ్, హౌసింగ్ ఎఇ మురళి పలు శాఖ అధికారులు, కూటమి ముఖ్య నాయకులు, గ్రామ ప్రజలు,కార్యకర్తలు **మదనపల్లె అర్బన్:** పచ్చదనంతోనే మానవ మనుగడ ముడిపడిందని ఎమ్మెల్యే షాజహాన్ బాషా పిలుపునిచ్చారు. మదనపల్లి పట్టణం అనపగుట్ట నందు మున్సిపల్ కమిషనర్ ప్రమీల ఏర్పాటు చేసిన స్వచ్ఛత హి సేవలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్ బాషా ముఖ్య అతిథిగా హాజరయ్యారు.అలాగే మొక్కలు నాటి నీరుపోసి ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలుష్యం, ప్రకృతి వైప రీత్యాలు అధిగమించడానికి విరివిగా మొక్కలు నాటాలన్నారు. నియోజకవర్గం లో మొక్కలు నాటే కార్యక్రమం మహాయజ్ఞంలా ముందుకు తీసుకెళ్లాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు కంచర్ల మల్లికార్జున నాయుడు, వేమయ్య, జేసిబి మధుసూదన్ రెడ్డి, జేసిబి వేణు, శ్రీరాములు, ప్రభాకర్ మరియు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. **నిమ్మనపల్లె:** మండలంలో మంగళవారం ప్రత్యేక అధికారి ప్రసాద్, ఎంపిడిఒ రమేష్ బాబు, ఎంఇఒ నారాయణ, నిమ్మనపల్లె సర్పంచ్ పాపులమ్మ మల్లప్ప, టిడిపి నాయకులతో, జడ్‌పి హైస్కూల్ విద్యార్థులతో కలిసి ఎంపిడిఒ కార్యాలయం నుంచి నిమ్మనపల్లి బస్టాండ్ కూడలి వరకు స్వచ్ఛత హీసేవ కార్యక్రమం పై అవగాహన కల్పిస్తూ ర్యాలీ నిర్వహించారు. బస్టాండులో విద్యార్థులతో కలిసి మానవహారం నిర్వహించారు. ఎంఇఒ నారాయణ అధికా రులు, నాయకులు, విద్యార్థుల చేత పరిశుభ్రతను పాటించడానికి ప్రతిజ్ఞను చేయించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి చలపతిరావు, ఎపిఎం రజనీకుమారి, ఎపిఒ రమేష్, పంచాయతీ కార్యదర్శులు వెంకటరమణారెడ్డి, రాజేష్, పోలీసులు, సచివాలయ సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యారులు పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** పట్టణంలోని జ్యోతి చౌక్ బస్టాండ్‌లో ఎంఇఒ రెడ్డిశేఖర్ ఆధ్వర్యంలో స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే మానవహారం ఏర్పాటు చేశారు. స్వచ్ఛత మీ సేవ కార్యక్రమాలు అక్టోబర్ 2వతేదీ వరకు కొనసాగుతాయని ప్రతి ఒక్కరు పరిశుభ్రతను పాటించి ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శీను నాయక్, నూర్ మహమ్మద్, కేశవులు, సురేష్, భారత్ స్కూల్ కరస్పాండెంట్ శ్రీనివాసులు, స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు. **సుండుపల్లి :** మండలంలోని 14 గ్రామపంచాయతీలో ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించినట్లు ఇఒపిఆర్‌డి సురేష్‌బాబు తెలిపారు. విద్యార్థులతో కలిసి సచివాలయం నుంచి మూడు రోడ్ల వరకు ర్యాలీగా నిర్వహించారు. అనంతరం కళాశాల విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జనసేన నాయకురాలు నంద్యాల రెడ్డిరాణి, టిడిపి నాయకులు వై.శివరామరెడ్డి, పంచాయతీ కార్యదర్శి సురేష్‌బాబు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **పుల్లంపేట :** మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం నుంచి పట్టణంలోని పలు వీధుల్లో సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు.


మదనపల్లి: మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పరిసరాలను శుభ్రంగా ఉంచుకుందామని, ప్రతి వారానికి రెండు గంటలు శ్రమదానం చేసి పరిశుభ్ర ఆంధ్ర ప్రదేశ్ సాధించే సంకల్పానికి కట్టుబడి ఉందామని పట్టణ కూడలి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారులు చక్రధర్‌రాజు, నాగా తిరుమలరావు, ఎఒ ఖాన్, ఇఒపిఆర్‌డి పెంచలయ్య, వెల్ఫేర్ అసిస్టెంట్ అనిల్‌కుమార్‌రెడ్డి, పార్థసారథి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. **గాలివీడు :** వైస్ ఎంపిపి1 మిట్టపల్లి యదుభూషణ రెడ్డి ఆధ్వర్యంలో బాలుర హై స్కూల్ నుంచి విద్యార్థులు, వెలుగుమహిళలు, పారిశుధ్య కార్మికులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎండిఒ శ్రీనివాస్‌రెడ్డి ఇఒపిఆర్‌డి శేఖర్‌నాయక్, డిటి తిమ్మారెడ్డి, ఎంఇఒ 1 పిల్లి నాగరాజు బాలికల బాలుర ఉన్నత పాఠశాల ప్రధానో పాధ్యా యులు దుర్గేశ్వర్‌రాజు, శివారెడ్డి, మహమ్మద్‌గౌస్, సుబ్బరాయుడు పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని పురవీధుల్లో ఇఒ ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో అధికారులు, విద్యార్థులు, వైద్య సిబ్బందితో కలసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్ర మంలో సర్పంచ్ గంగులమ్మ, సెక్రటరీలు వెంకటేష్, క్రాంతి, పంచాయతీ కార్మికులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **కలికిరి:** ఎంపి డిఒ గంగయ్య ఆధ్వర్యంలో కనిగిరి పంచాయతీ కార్యాలయం నుంచి ఆర్‌టిసి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తద్వారా అంటువ్యాధులు బారి నుంచి రక్షించు కోవాలని తెలి పారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎల్లయ్య, పంచాయతీ సిబ్బంది, ప్రధానో పాధ్యాయులు శారద, బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు జయమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు. **చిన్నమండెం:** ఎంపిడిఒ దివ్య ఆధ్వర్యంలో బస్టాండ్ ఆవరణంలోగ్రామపంచాయతీ ప్రజలు, సచివాలయం సిబ్బంది, విద్యార్థులు, అన్ని శాఖల గ్రామ స్థాయి అధికారులు, విద్యార్థులో కలిసి ర్యాలీ, మానవహారం నిర్వహించారు. గ్రామపంచాయతీలో స్వచ్ఛత ,పరిశుభ్రత పైన అందరితో ప్రతిజ్ఞ సంకల్పం చేయించారు. **రామాపురం:** మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామ పంచాయతీలలో స్వచ్ఛత హీ సేవలు నిర్వహించినట్లు ఎంపిడిఒ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంఇఒ రామకృష్ణుడు, జయచంద్ర, ఇఒపిఆర్‌డి ఉషారాణి, ఎపిఎం దేవసేన, ఎపిఒ పెంచలయ్య, ఇసి శివయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. **గుర్రంకొండ :** స్వేచ్ఛ సేవ ర్యాలీని విద్యార్థులో ఆధ్వర్యంలో జడ్‌పి హైస్కూల్ నుంచి స్థానిక బస్టాండ్ వరకు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక ఆహ్వానితుడు యోగేంద్ర, మాజీ సర్పంచ్ నౌషాద్‌అహ్మద్, మాజీ ఎంపిటిసి ఎజాజ్ అహ్మద్, మాజీ సర్పంచ్ జగదీష్, ఖదీర్ ఎంపిడిఒ వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ నాగశివారెడ్డి పాల్గొన్నారు.


మాట్లాడుతున్న చంద్రశేఖర్

'ఏచూరి' మరణం తీరని లోటు : సిఐటియు

ప్రజాశక్తి-పుల్లంపేట

సిపిఎం ప్రధాన కార్యదర్శి ఏచూరి సీతారాం మరణం కార్మిక లోకానికి తీరని లోటని సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ చంద్రశేఖర్ పేర్కొన్నారు. మంగళవారం ఎపిఎండిసి అవుట్ సోర్సింగ్, ట్రైనీ కార్మిక పోరాట కమిటీ జెఎసి యూనియన్స్ ఆధ్వర్యంలో ఏచూరికి సంతాప సభ ఏర్పాటు చేశారు. ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్, పోరాట కమిటీ జెఎసి కన్వీనర్ రేకులకుంట వెంకటేష్ మాట్లాడుతూ సీతారాం ఏచూరి మరణం వామపక్ష, లౌకిక, ప్రజాస్వామ్య శక్తులకు,శ్రామిక వర్గానికి,ఈ దేశ ప్రజలకు బడుగు, బలహీన వర్గాలకు తీరనిలోటని అన్నారు. కడప ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయాలని బహిరంగ సభకు కూడా హాజరు అయ్యారని, విభజన చట్టం హామీల్లో ఉన్న కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని, డిమాండ్ చేసారని పేర్కొన్నారు. సామ్రాజ్యవాదం, మతోన్మాదంపై రాజీ లేని పోరాటం చేసిన పోరాట యోధుడని కొనియాడారు. విద్యార్థి దశ నుంచి ఐదు దశాబ్దాలుగా ఎన్నో పోరాటాలకు ఊపిరి పోసిన ఆయన మరణం కష్టజీవులకు నష్టమని అన్నారు. తెలుగు నేల నుంచి ఉద్భవించి దేశ రాజకీయాలలో కీలకంగా వ్యవహరించారని తెలిపారు.ఆయనను ఆదర్శంగా తీసుకొని ఆయన ఆశయాలు కోసం, సోషలిజం కోసం సమసమాజం కోసం, కృషి చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో ఎపిఎండిసి వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ బండారు భాస్కర్, ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు కుప్పాల సుబ్రహ్మణ్యం, త్రివేణి వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రటరీ ముత్యాల శ్రీనివాసులు, పోరాట కమిటీ జెఎసి నాయకులు, వర్కర్స్ యూనియన్ నాయకులు పాలొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రీడలకు 'ఆదర్శ' విద్యార్థులు

ప్రజాశక్తి-పుల్లంపేట : మండల పరిధిలోని ఆదర్శ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గొనేందుకు అర్హత సాధించారని పీడీ నీలకంటేశ్వరరావు తెలిపారు. మంగళవారం బాల,బాలికలు రాష్ట్రస్థాయి క్రీడా ఎంపికలను కడప స్పోర్ట్స్ స్కూల్‌లో నిర్వహించారని పేర్నొన్నారు. ఈ పోటీలలో ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడా పోటీల్లో అర్హత సాధించారని అన్నారు. ఎస్‌జిఎఫ్ అండర్-19 హాకీ బాలికల విభాగంలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు మేరీ, హర్షిత, మమత అర్హత సాధించారని అన్నారు. బాలుర విభాగంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న రోహిత్ ఎస్‌జిఎఫ్ అండర్-19 ఫుట్‌బాల్ క్రీడలో అద్భుత ప్రతిభ కనబరిచారని అన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ లీలా శ్రీహరి అభినందించారు. **నందలూరు:** స్కూల్ గేమ్స్ ఫేడరేషన్ క్రీడల్లో భాగంగా ఎస్‌జిఎఫ్ అండర్-19 విభాగంలో క్యారమ్స్ పోటీల్లో నందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి అహమ్మద్ ఉమ్మడి కడపజిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచి, రాష్ట్ర స్థాయి క్యారమ్స్ పోటీలకు ఎంపి కైనట్లు ప్రధా నోపాధ్యాయులు ఎన్.శ్రీనివాసులు, పీడీ క్రిష్ణయ్య, సహాయ ప్రధానో పాధ్యాయులు షేక్ రౌఫ్ బాషా తెలిపారు. ఇటీవల కడప బాలికల జూనియర్ కాలేజీ లో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో మహమ్మద్ అత్యంత ప్రతిభ కనబరిచి ఉమ్మడి కడపజిల్లా స్థాయిలో మొదటి స్థానంలో నిలిచారని అన్నారు.

20న మెగా జాబ్‌మేళా

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్ : జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ, ఉపాధి కల్పన ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన మెగాజాబ్ మేళా నిర్వహించనున్నట్లు డిఆర్‌డిఎ ఏరియా కో-ఆర్డినేటర్ వేణుమాధవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆకేపాడు ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల క్రాస్ రోడ్డులోని గ్రామీణ, పట్టణ ప్రాంత నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణకు నిమిత్తం లేకుండా ఐసిఐసిఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్, డిక్సన్ వంటి వివిధ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పించ నున్నట్లు తెలిపారు. ముఖాముఖి కార్యక్రమానికి హాజరయ్యే అభ్యర్థులు విద్యా ర్హత సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ కాపీతో పాటు ఒరిజినల్ పత్రాలతో పాటు రెండు పాస్‌పోర్ట్ సైజు కలర్ ఫోటోలు తీసుకురావాలని సూచించారు. వివ రాలకు 96767 36623, నెంబర్లను సంప్రదించాలని తెలిపారు.

క్రీడల్లో సత్తా చాటిన డాల్ఫిన్‌డెల్ స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి-రైల్వేకోడూరు


పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

రైల్వేకోడూరు మండలంలో ఇటీవల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటలు పోటీలలో పట్ట ణానికి చెందిన డాల్ఫిన్ డెల్ ఇంగ్లీష్ మీడియం హై స్కూ ల్‌కు చెందిన 12 మంది విద్యార్థులు మెడల్స్ అందుకున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ పంజం సుకుమార్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లా డుతూ ఆటల పోటీలలో వీరు ప్రతిపను కనబరిచి ఇద్దరికి గోల్డ్ మెడల్స్ రాగా మిగతా వారికి మెడల్స్ అందుకున్నారని ఆయన పేర్కొన్నారు. అభిషేక్, వరుణ్, రేవత్, రష్మి, శిష్యుత్తు, హాసిని, శ్వేత, సన్నిహిత లకు మెడల్స్ సాధిం చారని తెలిపారు. ఈ నెలలో జరగనున్న జోనల్ స్కూల్ గేమ్స్ వీరు పాల్గొం టారని తెలిపారు. ముఖ్యంగా ప్రతి ఏటా క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత తమ పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను పంజం సుకుమార్‌రెడ్డి అభినందించారు.కార్యక్రమంలో హెడ్ మాస్టర్ టి.బాలకుమార్. హైస్కూల్ ఇన్‌ఛార్జి చంగయ్య, పిఇటి మనోజ్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ర్యాగింగ్ భూతాన్ని తరిమికొట్టండి

ప్రజాశక్తి-రామసముద్రం

మండలంలోని దిన్నెపల్లి సమీపంలోని ఆదర్శ పాఠశాలలో మంగళ వారం రామసముద్రం ఎస్ఐ వెంకట సుబ్బయ్య ఆధ్వర్యంలో విద్యా ర్థులకు ర్యాగింగ్ , బాల్యవివాహాలుపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లా డుతూ విద్యార్థినిలకు బాల్యవివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని అన్నారు. పాఠశాల , కళాశాలలో విద్యార్థులు ఈవ్ టీజింగ్ మానుకోవాలని ప్రతి విద్యార్థి చట్టాలపై అవగా హన కలిగి ఉండాలని అన్నారు. ఆడపిల్లలు బంధువులతోను చుట్టుప్రక్కల వారితోను జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ట్రాఫికింగ్ గురించి అవగాహన కల్పించారు. విద్యా ర్థులు అతివేగంగా వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది మృతి చెందా రని, ఎన్నో కుటుంబాలలో తల్లిదండ్రులకు గర్భశోకం మిగిల్చారని అన్నారు విద్యార్థినిల సమస్యలు ఏవైనా ఉంటే భయపడకుండా తమదృష్టికి తీసుకురావాలని తెలిపారు. అనంతరం మోడల్ స్కూల్ హాస్టల్ పరిశీలిం చారు. కార్యక్రమంలో మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ మునస్వామినాయక్, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి బస్సును ఢీకొట్టిన లారీ

30 మందికి గాయాలు

ప్రజాశక్తి-రామాపురం

కర్నూలు-చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని అన్నమయ్య జిల్లా రామాపురం మండలం నారాయణపురం పోలీస్ చెక్‌పోస్ట్ వద్ద సోమవారం అర్ధరాత్రి సమయంలో రోడ్డు ప్రమాదం జరిగింది. ఆర్‌టిసి చెందిన బస్సును సిమెంట్ లోడ్‌తో వెళుతున్న లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో సుమారు 30 మంది వరకు ప్రయాణికులకు గాయలయ్యాయి. ఎస్ఐ వెంకట సుధాకర్‌రెడ్డి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. వేలూరు నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న సూపర్ లగ్జరీ బస్సును కడప నుంచి రాయచోటి వైపు వస్తున్న సిమెంట్ లారీ ఢీకొట్టింది. బస్సులో ప్రయాణిస్తున్న పలువురు ప్రయాణికులకు గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి రామాపురం ఎస్ఐ, సిబ్బంది చేరుకొని తీవ్రంగా గాయ పడిన క్షతగాత్రులను కడప రిమ్స్ తరలించారు. స్వల్పంగా గాయపడిన వారిని రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. రోడ్డుకు అడ్డంగా పడిన వాహనాలతో కడప-రాయచోటి మార్గంలో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పోలీసులు వాహనదారులకు అంతరాయం జరగకుండా జెసిబితో వాహనాలు తొలగించారు. ఆస్పత్రుల్లో చికిత్స చేయించుకుని ప్రయాణికులు వారి నివాసాలకు వెళ్లినట్టు ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.


ఆర్‌టిసి బస్సును ఢీకొన్న సిమెంటు లారీ


విద్యార్థి ఉమా జైబాను సన్మానిస్తున్న అధికారులు, అధ్యాపకులు

మెడిసిన్ సీటు సాధించిన ప్రభుత్వ కళాశాల విద్యార్థిని

ప్రజాశక్తి-గుర్రంకొండ

మండల కేంద్రం గుర్రంకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బైపిసి చదివిన ఉమా జైబా రాష్ట్రస్థాయిలో జరిగిన నీట్ పరీక్షల్లో ప్రతిభ కనబరచి ఎస్‌వి యూనివర్సిటీ, తిరుపతి మెడికల్ కళాశాలలో మెడిసిన్ సాధించింది. ఉమా జైబా ఎంబిబిఎస్ సీటు సాధించడం పట్ల గ్రామ పెద్దలు, కళాశాల అధ్యాపకులు సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా ఉమాజైబాను, ఆమె తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి విద్యార్థిని ఆదర్శంగా తీసుకొని ఉన్నతమైన చదువులు చదవాలని ఆకాం క్షించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ అమరేంద్ర కుమార్, పెద్దమండెం తహశీల్దార్ సయాద్‌అహ్మద్, ఎంఇఒ సురేంద్రబాబు, మాజీ డైట్ లెక్చరర్ షఫీ ఉల్లాఖాన్, రోజారాణి ,సుధాకర్ రెడ్డి, రమాదేవి, ఎండి జమీర్, జాకీర్ ,సురేష్ పాల్గొన్నారు.

పెరియార్ రామస్వామి నాయకర్ గొప్ప సంఘ సంస్కర్త

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

తంద్రై పెరియార్ రామస్వామి నాయకర్ గొప్ప సంఘసంస్కర్త అని బిసి చైతన్య సమితి ఎపి రాష్ట్ర అధికార ప్రతినిధి సహజీవన్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం పెరియర్ రామస్వామి నాయకర్ 145వ జయంతి వేడుకలను సంతగేటులోని అన్నక్యాంటీన్ ఎదురుగా జరుపుకున్నారు. ఇందులో పెరియార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సహజీవన్‌బాబు మాట్లాడుతూ అసత్యాల పేరుతో మూఢనమ్మకాలు, అరాచకాలపై తిరుగుబాటు విప్లవం పెరియార్ అన్నారు. సనాతన ధర్మంలోని పూజారి వ్యవస్థను, కులవ్యవస్థను, దేవాదాసి వ్యవస్థను, ఆలయ ప్రవేశ వ్యవస్థను, మత ఆచారం పేరుతో జరుగుతున్న స్త్రీ అణిచివేతను, అంటరానితనాన్ని రూపు మాప టానికి తన జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు.

హెచ్‌ఐవి పట్ల అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి-పీలేరు

హెచ్ఐవి, ఎయిడ్స్ పట్ల విద్యార్థులు కూడా అవగాహన కలిగి ఉండాలని కోర్ స్వచ్ఛంద సేవా సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ యూనిట్, కోర్ వాలంటరీ ఆర్గనైజేషన్ సహకారంతో పట్టణంలోని జడ్‌పి బాలికల ఉన్నత పాఠశాలలో మీకు తెలుసా అనే పేరుతో హెచ్ఐవి, ఎయిడ్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు విద్యార్థులకు హెచ్ఐవి, ఎయిడ్స్ గురించిన ముఖ్య అంశాలపై అవగాహన కల్పించింది. హెచ్ఐవి బాధితుల పట్ల వివక్ష చూపవద్దని, వారు ప్రశాంతంగా జీవించడానికి సహకరించాలని తెలిపారు. క్షయ వ్యాధి, చికిత్స ఎంపిక ప్రాము ఖ్యత, హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణలో కండోమ్ పోషించే కీలక పాత్ర గురించి వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం ఫౌజియా బేగం, ఉపాధ్యా యులు, స్వచ్ఛంద సేవాసంస్థ సభ్యులు కె.రాజమ్మ, షర్మిల, రెడ్డిరాణి, పాలొన్నారు.


హెచ్ఐవిపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న హెచ్ఎం

క్రైం కార్నర్

ప్రమాదంలో ముగ్గురు యువకులకు గాయాలు

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వినాయక నిమజ్జనం సందర్భంగా వినాయకుడి ఊరేగింపులో ముగ్గురు యువకులకు తీవ్ర గాయాలైన సంఘటన వాల్మీకిపురం పట్టణం కొత్తపేటవీధిలో చోటు చేసుకొంది. వివరాలు.. పట్టణంలోని కొత్తపేటవీధిలో ఏర్పాటు చేసిన వినాయకుడిని మంగళవారం నిమజ్జనానికి సిద్ధం చేశారు. ఆనవాయితీ ప్రకారం పట్టణ పురవీధుల్లో యువత కేరింతలు కొడుతూ ఊరేగిస్తూ వెళ్తుండగా ఎదురుగా వస్తున్న టాటా సుమో వాహనం వీరిని ఢీకొంది. ఈ ప్రమాదంలో ఇదే ప్రాంతానికి చెందిన కుషల్, గురు, యాద మర్రి మండలం పెరియంబడికి చెందిన శ్రీకాంత్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. గమనిం చిన స్థానికులు హుటాహుటిన స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఇక్కడ ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం మదనపల్లికి రెఫర్ చేశారు. ఈ మేరకు స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చికిత్స పొందుతూ ఎఆర్ కానిస్టేబుల్ మృతి

ప్రజాశక్తి-రామాపురం

మండలపరిధిలోని గువ్వల చెరువు ఘాట్‌వద్ద ఆంజనేయస్వామి గుడి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఎఆర్ కానిస్టేబుల్ రేఖం కృష్ణయ్య(54) కడప రిమ్స్‌లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు ఎస్ఐ వెంకటసుధాకర్‌రెడ్డి తెలిపారు. గత నెల 31న రోడ్డు ప్రమాదంలో స్కూటర్ అదుపుతప్పి బోల్తా పడిన సంఘటనలో తీవ్ర గాయపడ్డారని చెప్పారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు. మృతుడికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.


కానిస్టేబుల్ కుటుంబాన్ని ఆదుకుంటాం

రోడ్డు ప్రమాదానికి గురై చికిత్సపొందుతూ మృతి చెందిన ఏ.ఆర్. కానిస్టేబుల్ రేఖం కృష్ణయ్య కుటుంబాన్ని ఆదుకుంటామని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి సోదరులు లక్ష్మీప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. రేఖం కృష్ణయ్య మృతదేహానికి సందర్శించి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. కానిస్టేబుల్ కుటుంబానికి అండగా ఉంటామని ప్రభుత్వం నుంచి సహకారం అందేలా చూస్తామని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు బాలిశెట్టి చంద్రమౌళి. రేఖ ఆంజనేయులు. రేఖం నారాయణ. ఎస్.కిష్టయ్య, చిన్నకృష్ణారెడ్డి, రమేష్, రాజశేఖర్, బాలకృష్ణ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి...

ప్రజాశక్తి-కలకడ

రోడ్డు ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి చెందినట్లు హెడ్ కానిస్టేబుల్ హరిబాబు తెలిపారు. సంబేపల్లి మండలంలోని ఎస్.సోమవారం పంచాయతీ అగ్రహారానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు నగిరి మడుగు పెద్దనాగన్న రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. తిరుపతిలోని సంకల్ప సూపర్ స్పెషాలిటీ వైద్యశాలలో చికిత్స పొందుతూమృతి చెందినట్లు తెలిపారు. పీలేరు ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించి మృతదేహాన్ని బంధువులకు అప్పగించారు. స్వగ్రామమైన అగ్రహారంలో మంగళవారం సాయంత్రం అంత్యక్రియలు నిర్వహించినట్లు కుమారులు సుభాష్,సతీష్, కుమార్ తెలిపారు. ఆయన మృతదేహాన్ని మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు యమలా సుదర్శన్ సందర్శించి సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి సంతాపాన్ని తెలిపారు.


పెద్దనాగన్న (ఫైల్ ఫోటో)